ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఆషాఢ శుద్ధ నవమి 24-వ తేదీ, ఆదివారము

సీరియల్

1984

పందొమ్మిదివందలఎనభైనాలుగు

జార్జి ఆర్వెల్

అనువాదం

శ్రీ జి. సాంబశివరావు

4

విన్‌స్టన్‌కు కలవచ్చింది ఆ కల అతని తల్లిని గూర్చింది ఆప్పటికితనకు పదిఏండ్లు వచ్చాయో లేదో, ఆమె అంతర్ధానురాలై పోయింది తనతల్లి పొడుగైనమనిషి ధీవ్యమైన ఆకారం చిత్రపటంలో బొమ్మలాగావుండేది శాంతమైన అంగవిక్షేపం మాటలో, మంతిలో కొమ్మదితనం, చూడగానే గౌరవాన్ని కలించేటట్లుగా వుండేది తన తల్లినిగూర్చి విన్‌స్టన్‌కు బాగా జ్ఞాపకంవున్న విషయాలలో ఆమె శోకపాళంగూడా ఒకటి ఆమెలక్షణం ఎంతో అందంగా వుండేది విన్‌స్టన్‌కు తన తండ్రివంగతి అంతఇదిగా గుర్తు లేదు బక్కగా, తనతల్లికంటే కొంచెం పల్లగా వుండేవాడని మాత్రం జ్ఞాపకంవుంది ఎప్పుడూ పల్లనిదుస్తులు మాయకుండా ధరించేవాడు కళ్ళకు తోడు వుండేది 1950-60 మధ్య పార్టీని ఒకటి రెండుసార్లు ప్రక్షాళన చేసారు ఆ సందర్భాలలో దొంగోడో ఒక దాంట్లో వీరిద్దరిబ్రతుకు తెలియకుండా పోయి వుంటుంది

ఇప్పుడు యీ కంటున్న కలలో విన్‌స్టన్‌తల్లి, అతనికి అడుగున ఎక్కడో వుంది ఆమెచేతులలో అతని చెల్లెలువుంది తన తెల్లెల్ని గూర్చి విన్‌స్టన్‌కుఅంతగాఏమీ జ్ఞాపకం లేదు ఆ చెలెలు బక్కప్పల్ల ది ఎప్పుడూ నోరు మూసుకొట్టినట్లు మౌనంగా వుండేది విశాలమైనకళ్ళు, అప్రమత్తులైవున్నట్లు వుండేవి ఈ కలలో ఇప్పుడు ఆ ఇద్దరు తనవంక చూస్తున్నారు వారు ఎక్కడో పాతాళంలో వుండివుంటారు లోతైన మయ్యిలాంటి, మనుష్యులను పాతిపెట్టే గోయివంటి పాతాళంలో ఎక్కడో వుండివుంటారు ఆ ప్రదేశం తనకు క్రిందుగా అడుగున ఎక్కడో వుంది వుండటంకాదు, ఇంకా అడుక్కు పోతున్నది మునిగిపోతున్న పడవలాగా వుంది వారి ఈ ఉనికి పడవ మునిగిపోతుంటే, లోపలికి నీళ్లు వస్తున్నాయి ఆ నీళ్లలోంచి వారు తన వంకే చూస్తున్నారు ఆ పడవలో గాలి కంతా కొంచెంగా ఆడుతున్నది

వారు ఇంకా తన్ను చూడగల్గుతున్నారు తానూ వారిని చూడగల్గుతున్నాడు. ఈ అంత వ్యవధిలోను ఆ పడవ మునిగిపోతూనే వుంది ఆ నీళ్లలో మునిగి, మునిగి, అదే అట్టడుక్కు పోతున్నది మరో క్షణంలో ఇక తన కళ్లకు కన్పించకుండా ఆ నీళ్లు వారిని దాచి పెడ్తాయి తనమటూ వెలుగు; తన చుట్టూ గాలి, వారుమాత్రం చచ్చిపోతున్నారు తాను ఇక్కడ పైన వుండటంవల్లనే, వారు అక్కడ అడుగున పడిపోయివారు. అది తనకు తెలుసు, వారికి తెలుసు ఆ తెలుసునున్న తెలివి వారిముఖాల్లో కన్పిస్తున్నది అట్లా మునిగ పోతున్నామన్న విచారం వారికి లేదు ఆ విచారం లేనితనం వారి అనిలమన్న పైకిరిలో కన్పిస్తున్నది వారిమనస్సులోనిండారివుంటాడు వారు బతికితే చాలు, మనం చచ్చిపోదాం, ఇట్లా చచ్చిపోకపోతే వారు బతికేడు అందువల్ల చచ్చాం పరిస్థితులు అట్లా వున్నాయి గనుక, ఈ చావకను తప్పదు ఈ విధమైన భావం ఆనందం కలే వారి ముఖాల్లోకన్పిస్తున్నది

తనతల్లి, తన చెలెలు ఏ విధంగా తనకు తన తల్లికళ్లలో, తన చెల్లెలు కళ్లలో కన్పిస్తున్నాయి నీళ్లలో ఎక్కడో అట్టడుగున వుండి తన వైపుకు లక్ష్యంచేసి వుంచినవారి ఆ కళ్లలో ఈ భావాలన్నీ తనకు కన్పిస్తున్నాయి వారుమాత్రం ఆ నీలి జల గభీర సాగరంలో లోతునపడి,లోతున పడి, మునిగిపోతూనే వున్నారు

అంతా హఠాత్తుగా వంటనే మారిపోయింది అదో పచ్చిక బయలు వేసంకాలంలో హాయి మాత్రం సూర్యుడి కిరణాలు ఏటవాలుగా నేలమీద పడి చక్కిలిగింతలు పెడుతున్నాయి విన్‌స్టన్ తాను ఇప్పుడు ఎత్తయిన కాద్వేల వేదిమీద నిలబడి వున్నాడు ఆ వేది పూనుతున్నది తిన్న పూపుతున్నది తన కళ్ళ ముందు కన్పిస్తున్న ఈ బయలు తాను ఎప్పుడన్నా చూచిందేనా? యథార్థ జగత్తులో తాను ఎరిగివున్న ప్రదేశమేనా ఇదా! విన్‌స్టన్ ఇదమిద్దం అని తేల్చి చెప్పలేని స్థితిలో వున్నాడు మేల్కొని వున్నప్పుడు ఇంకా కలలోని ఈ బయలు గుర్తుపురాగా, దానికి బంగారు బయలు అని పేరు పెట్టాడు ఆ బయలు చాలా పురాతనమైంది పచ్చిక సంతా కుంటేళ్ళు తిలలు కొరికి తేనాయి దానికి మధ్యగా ఒక కాలి బాట అక్కడోఎత్తు ఇక్కడో పల్లం అటుపక్క అవతలగా ఒక దొడ్డి దొడ్డో భాగా ఎరిగిన చెట్టు పిల్లగాలి విస్తుంటే తలలాడిస్తున్నాయి జుట్టు విరియబోసికొన్న స్త్రీ చేతులలో ఎగర్తోయగా కదిలిన జుట్టుకు వలె, ఆగాలి తాకిడికి, విరియతొడిగిన ఆకులు సుంపుగా, జొంపములుగా కదలులాడుతున్నాయి అక్కడే దగ్గరగా ఎద్దుటో కళ్లకుకన్పించడంలేదు గాని, ఒక సన్నని తిన్న నిబిల్ల కాలువ నెమ్మదిగా మర్మర ధ్వనులతో కదిలి పోతూవుంటే, ఒడ్డునవున్న రెల్లు పొదల పొదులలో కట్టిన పడియలకంటి నీటి మొత్తములలో పిల్లమీనులు పేస్తున్న ఈ తెల ధ్వనులు వినవస్తున్నాయి పల్లజుట్టు ఆడవస్తాడు ఈకలలోఆబయలున తనవంకు ముఖమై వస్తున్నది ఒక్కటే మాస్త విక్షేపంతో, వంటిని అంటివున్న బట్టలనులాగి, నిరాదృతితో, అవతలకు విసిరి వాటిని పారవేసింది ఆమె శరీరం శుభ్రత స్వచ్ఛంగా మసృణంగావుంది తనకు దిద్దుకొనేటు కల్గలేదు వస్త్రంగా ఆ శరీరాన్ని దర్శించడంవల్ల తనలో ఎట్టి కామవికారాలు కల్గలేదు తన్ను విస్మయమగా చేసుకుంటూ, కదలాడుతూ గాలి అంటి వున్న ఆ బయలు తనకు ఇప్పుడు బాగా గుర్తులేదు అయినా ఈ కలలో వారు తనకోసమై తమ ప్రాణాలను బలి పెట్టుకొన్నట్లు విన్‌స్టన్‌కు అవగతమౌతున్నది ఇది ఒక విచిత్రమైన కల అంతా కలలాగే వుంటుంది గాని అందులో మనోవిషయకమైన నీ జీవితం అంతా విగ్రహ లేకుండా పాఠాత్మకరిస్తుంది అందులోకొత్తవిషయాలుకన్పిస్తాయి కొత్తభావాలు పుట్టుకువస్తాయి ఇంతలో మెలకువ వస్తుంది అప్పుడు గూడా ఆ కల మాసిపోలేదు ఆ కలలో కన్పించిన విషయాలు, ఆ కలలో తట్టినభావాలు, ఇప్పుడు మేల్కొనివున్నప్పుడు గూడా కొత్తగా, ఒక స్వతంత్రంగా భాసిస్తూ వుంటాయి తన కల అట్టిది ఇప్పటికీ ముప్పయి సంవత్సరాల క్రిందటతనతల్లి చనిపోయింది ఆ దినపోయినప్పుడు అదీ ఒక మహా విషాదాంత కథానకం లాగా అతిగుణ భీకరమైన సంఘటనలలాగా జరిగిపోయినట్లు ఇప్పుడు విన్‌స్టన్‌కు హఠాత్తుగా తట్టింది ఇప్పుడు అట్టివాటి కల్లడం గుర్తర్థం, అసలు ఇప్పుడు అటా దర్శనమన్నా రచ్చే వీలులేదు విషాద ప్రధాన కృత్తాలకు ఇవి రోజులలో అయితే పాతికిల్లో అయిన కాలంలో అయితే అట్టివి జరిగేవి అప్పటి కంటా సంహారాలు వున్నాయి విపిక్త భావం వుంది ప్రేమ, స్నేహం, ఒక కుటుంబంలో ఒక కష్టంవస్తే, కారణం ఏమిటో అడక్కుండా, అంతా ఆడుకోవడం, ఇవన్నీ వుండేవి తన తల్లి కన్న సంస్కృతి విన్‌స్టన్ గుండెను గాడి స్తున్నది ఆ మె తన ప్రాణం ప్రాణాలు అర్పించింది ప్రేమతో అర్పించింది ఆ ప్రేమబుద్ధి తాను తీర్చుకో లేక పోయినాడు అప్పటికి తాను ఇంకాపసివాడు స్వార్థంఅన్నది పశించనివాడు ప్రేమకు ఒక బదులు వుంటుందని, దాన్ని తీర్చుకోవాలని తెలియనివాడు అది ఏమిటో ఇప్పుడు తనకు గుర్తులేదుగాని, ఆమె ఆ దినపోవడం విపిక్త సుధురమైన ఒకానొక మర్యాదకు, అపరిపక్వమైన ఒకానొక ధర్మానికి కట్టుబడి, ఆ తన ప్రాణాలను బలిపెట్టివేసింది ఈ రోజుల్లో జరగదున్నా అట్టి పనులు జరగవు అట్లా జరిగే పాపకార్యం లేదన్న సంగతి తనకు తెల్లగుస్తూనే వుంది ఈరోజుల్లో అంతాభయం, అంతాద్వేషం, అంతా జాడ్య-ఇదితప్ప మిగిలింది ఏమీలేదు ఒక ఉదాత్తతి, ఒక శౌర్యోద్వేగం, ఒక సుఖం, ఒక దుఃఖం వీటిని చేటిని హృదయదుష్ణంగా అనుభవించడానికి అయిన రోజులు ఇవికావు అసలు రస విషయకమైన జ్ఞానంగూడా ఇప్పుడు లేదు ఇట్టి భావాలన్నీ ఈ కలలో తనకు తన తల్లికళ్లలో, తన చెల్లెలు కళ్లలో కన్పిస్తున్నాయి నీళ్లలో ఎక్కడో అట్టడుగున వుండి తన వైపుకు లక్ష్యంచేసి వుంచినవారి ఆ కళ్లలో ఈ భావాలన్నీ తనకు కన్పిస్తున్నాయి వారుమాత్రం ఆ నీలి జల గభీర సాగరంలో లోతునపడి,లోతున పడి, మునిగిపోతూనే వున్నారు

అంతా హఠాత్తుగా వంటనే మారిపోయింది అదో పచ్చిక బయలు వేసంకాలంలో హాయి మాత్రం సూర్యుడి కిరణాలు ఏటవాలుగా నేలమీద పడి చక్కిలిగింతలు పెడుతున్నాయి విన్‌స్టన్ తాను ఇప్పుడు ఎత్తయిన కాద్వేల వేదిమీద నిలబడి వున్నాడు ఆ వేది పూనుతున్నది తిన్న పూపుతున్నది తన కళ్ళ ముందు కన్పిస్తున్న ఈ బయలు తాను ఎప్పుడన్నా చూచిందేనా? యథార్థ జగత్తులో తాను ఎరిగివున్న ప్రదేశమేనా ఇదా! విన్‌స్టన్ ఇదమిద్దం అని తేల్చి చెప్పలేని స్థితిలో వున్నాడు మేల్కొని వున్నప్పుడు ఇవి రోజులలోని ఈ బయలు గుర్తుపురాగా, దానికి బంగారు బయలు అని పేరు పెట్టాడు ఆ బయలు చాలా పురాతనమైంది పచ్చిక సంతా కుంటేళ్ళు తిలలు కొరికి తేనాయి దానికి మధ్యగా ఒక కాలి బాట అక్కడోఎత్తు ఇక్కడో పల్లం అటుపక్క అవతలగా ఒక దొడ్డి దొడ్డో భాగా ఎరిగిన చెట్టు పిల్లగాలి విస్తుంటే తలలాడిస్తున్నాయి జుట్టు విరియబోసికొన్న స్త్రీ చేతులలో ఎగర్తోయగా కదిలిన జుట్టుకు వలె, ఆగాలి తాకిడికి, విరియతొడిగిన ఆకులు సుంపుగా, జొంపములుగా కదలులాడుతున్నాయి అక్కడే దగ్గరగా ఎద్దుటో కళ్లకుకన్పించడంలేదు గాని, ఒక సన్నని తిన్న నిబిల్ల కాలువ నెమ్మదిగా మర్మర ధ్వనులతో కదిలి పోతూవుంటే, ఒడ్డునవున్న రెల్లు పొదల పొదులలో కట్టిన పడియలకంటి నీటి మొత్తములలో పిల్లమీనులు పేస్తున్న ఈ తెల ధ్వనులు వినవస్తున్నాయి పల్లజుట్టు ఆడవస్తాడు ఈకలలోఆబయలున తనవంకు ముఖమై వస్తున్నది ఒక్కటే మాస్త విక్షేపంతో, వంటిని అంటివున్న బట్టలనులాగి, నిరాదృతితో, అవతలకు విసిరి వాటిని పారవేసింది ఆమె శరీరం శుభ్రత స్వచ్ఛంగా మసృణంగావుంది తనకు దిద్దుకొనేటు కల్గలేదు వస్త్రంగా ఆ శరీరాన్ని దర్శించడంవల్ల తనలో ఎట్టి కామవికారాలు కల్గలేదు తన్ను విస్మయమగా చేసుకుంటూ, కదలాడుతూ గాలి అంటి వున్న ఆ బయలు తనకు ఇప్పుడు బాగా గుర్తులేదు అయినా ఈ కలలో వారు తనకోసమై తమ ప్రాణాలను బలి పెట్టుకొన్నట్లు విన్‌స్టన్‌కు అవగతమౌతున్నది ఇది ఒక విచిత్రమైన కల అంతా కలలాగే వుంటుంది గాని అందులో మనోవిషయకమైన నీ జీవితం అంతా విగ్రహ లేకుండా పాఠాత్మకరిస్తుంది అందులోకొత్తవిషయాలుకన్పిస్తాయి కొత్తభావాలు పుట్టుకువస్తాయి ఇంతలో మెలకువ వస్తుంది అప్పుడు గూడా ఆ కల మాసిపోలేదు ఆ కలలో కన్పించిన విషయాలు, ఆ కలలో తట్టినభావాలు, ఇప్పుడు మేల్కొనివున్నప్పుడు గూడా కొత్తగా, ఒక స్వతంత్రంగా భాసిస్తూ వుంటాయి తన కల అట్టిది ఇప్పటికీ ముప్పయి సంవత్సరాల క్రిందటతనతల్లి చనిపోయింది ఆ దినపోయినప్పుడు అదీ ఒక మహా విషాదాంత కథానకం లాగా అతిగుణ భీకరమైన సంఘటనలలాగా జరిగిపోయినట్లు ఇప్పుడు విన్‌స్టన్‌కు హఠాత్తుగా తట్టింది ఇప్పుడు అట్టివాటి కల్లడం గుర్తర్థం, అసలు ఇప్పుడు అటా దర్శనమన్నా రచ్చే వీలులేదు విషాద ప్రధాన కృత్తాలకు ఇవి రోజులలోని ఈ

పందొమ్మిదివందల ఎనభైనాలుగు

(5 వ పేజీ తరువాయి)

న్నాడు అని విన్‌స్టన్ ఊహించుకున్నాడు

"మనం వాళ్లను అంతగా నమ్మి వుండవలసిందికాదు నేను అంటూనే వున్నా ఏమన్నా? నేనన్నానా లేదా? వాళ్ళను నమ్మడంవల్ల ఏం జరిగిందో చూస్తున్నావుగా! నేను మొదటినుంచీ చెపుతూనేవున్నా—ఆ పశువుల్ని మనం నమ్మడం తప్పైపోయింది"

ఏ పశువులను వాళ్ళు నమ్మడం తగనిపని అయిపోయిందో, విన్‌స్టన్‌కు అర్థం కాలేదు!

అదే మొదలు అప్పటినుంచి దాదాపుగా యుద్ధంఅంటూ లేనిసమయం కన్పించదు అయితే, ఒకసారి జరిగిన యుద్ధం, మరోసారి జరిగిన యుద్ధం పేరు వేరు యుద్ధాలే అయినా మొత్తంమీద ఆ తన చిన్నతనానికి కొన్ని నెలలపాటు లండన్ వీధులలో గూడా పోరాటాలు జరిగాయి అందులో కొన్ని విన్‌స్టన్‌కు కళ్ళకుకట్టినట్లుగా జ్ఞాపకంవున్నాయి కాని ఇప్పుడు ఆ కాలం చరిత్రనంతా ఇదమిద్దంగా తెలుసుకోవాలంటే అప్పుడు ఎవరికి ఎవరికీమధ్య ఆ వీధిలో పోరాటాలుజరిగింది తెలుసుకోవాలంటే ఇప్పుడు సౌభ్రతజేవిషయం ఏమీ కాదు ఆ కాలాన్ని గూర్చిన రికార్డు లేమీ ఇప్పుడులేవు చెప్పేవారు గూడా ఎవరూలేరు ఎవరినన్నా కదిపి చూచినా, ఇప్పుడువున్న మిత్రమండలంతప్ప ఎప్పుడూ ఏమీవున్నట్లు విన్పించదు ఇప్పుడు ఈ పద్దెనిమిదివందల ఎనభైనాలుగులో, ఇది అదే సంవత్సరం అయితే, ఒషేనియాకు యురేషియాకు మధ్య యుద్ధం జరుగుతున్నది అంటే ఈ స్టేషియాకు, ఒషేనియాకు సావాసం, అన్న మాట ఏకాంతంగాగాని, బహిరంగంగాగాని, ఇప్పటికన్నా కాలం ఒకప్పుడు విపరీతంగా వున్నట్లు, ఈ మూడు దేశాల మధ్య సంబంధాలు ఇట్లాకాక మరో విధంగా వున్నట్లు ఎవరూ మాట్లాడరు ఈ స్థితి ఇందుకు విరుద్ధంగా వుండేదని ఒప్పుకోనూ ఒప్పుకోరు నిజం చెప్పాలంటే ఒషేనియాకు, యురేషియాకు యుద్ధంవచ్చి నాల్గు సంవత్సరాలు పరిగ్గా నిండలేదు ఆ విషయం విన్‌స్టన్‌కు ఖచ్చితంగా జ్ఞాపకంవుంది యురేషియాతో యుద్ధం ఏమిటి, ఈ స్టేషియాతో సావాసం ఏమిటి ఒక్క సారి ప్రారంభమయినా యిదీ విన్‌స్టన్‌కు తెలిసిన విషయమే విన్‌స్టన్‌కు ఈ విషయం గుర్తువుండడానికి ఒక కారణం వుంది ఒషేనియాలో పార్టీ ప్రభుత్వం ప్రజల జ్ఞాపకశక్తిని గూడా అదుపులో వుంచుతుంది విన్‌స్టన్ జ్ఞాపకశక్తి ఇంకా ఆ అదుపులోంగి రాలేదు అందువల్ల ఏదో దొంగిలించిన సొమ్ములాగా, ఈ విషయం విన్‌స్టన్ మనస్సులో నిలిచిపోయింది అధికారవ్యవహారంలో ఇప్పటి స్నేహితుడే, ఎప్పటిస్నేహితుడూ, ఇప్పటి విరోధమే ఎప్పటి విరోధమున్నూ, యురేషియాకు, ఒషేనియాకు ఇప్పుడు యుద్ధం జరుగుతున్నది, అందువల్ల ఒషేనియాకు, యురేషియాకుమధ్యఅప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ యుద్ధం జరుగుతూనేవుంది ఇప్పుడు ఎవరితో విరోధమా, ఆ విరోధిమీద కట్టినదురాచారి, అంతకన్నా దుష్టుడు, అంతికన్నా ఖలుడు వాడేగాని మరొకడు లేడు ఇదీ తర్కం అందువల్ల వెనక ఎప్పుడైనా, వాడితో సంబంధం వుండి వుండటం అసంభవం ముందు అంతకన్నా అసంభవం ఇప్పుడు విరోధమే నాయెనా, ఇక వాడితో సావాసం చేసిందెప్పుడు? ఎప్పుడూ లేదు

ఉద్వేగపన వ్యాయామం ఇప్పుడు కొత్తపద్ధతికి మారింది ఈరోండిమీద, అరోండిమీద చేతులుపెట్టి, శరీరాన్ని వక్రులంగా ఇటునుంచిఅటు, అటునుంచిఇటు కదల్చడం ఇప్పుడు చేయవలసినపని శరీరాన్ని ఈవిధంగా కదపడంవల్ల పీపుమీద కండరాలకు బలం చేకూరుతుంది విన్‌స్టన్ ఈ వ్యాయామాన్ని చేస్తూ ఒక వెయ్యి ఆలోచనలు చేశాడు ఇదంతా నిజమే సేమాఅన్న భావం ఒక వెయ్యిసార్లు అతని మనసుకు వచ్చింది ఇది నిజం అని అనుకోవడంకన్నా భయంకరమైనవిషయం ఇంకా ఏమివుంది? భూతకాలాధిగతాలైన విషయాల్లో పార్టీ జోక్యంచేసుకొని, ఈ సంఘటన అసలు జరగనే లేదు, ఆ సంఘటన అంతకన్నా జరగలేదు అని నిజంగా జరిగినదాన్ని గూడా ఒక్కమాటలో కొట్టిపారవేయగల్గడం అంటూవున్నరోజున, అందువల్ల నీవుపొందేబాధ చిత్రవధకన్నా, మరణంకన్నా భయంకరంగా వుంటుంది

ఇప్పుడు పార్టీ అట్లాగే అంటున్నది ఒషేనియాకు, యురేషియాకు మధ్య యుద్ధం ప్రారంభమై ఒక నాల్గు సంవత్సరాలు ఇంకా పరిగ్గా కాలేదు అంతకుముందు ఈ రెండు దేశాలమధ్య స్నేహం వుండి అయినా, అసలు ఒషేనియాకు, యురేషియాకు మధ్య ఎప్పుడు స్నేహం అంటూనే లేవట్లు, ఎప్పుడు ఈ రెండు దేశాలు విరోధంతోనే వున్నట్లు పార్టీ కానం పార్టీ శాసనమంటే శిలాక్షరం దానికిమించి ఎవరికీ ఏమీ తెలిసేవీలు, తెలిసినట్లు కాపించి, తిని ప్రయోగించి నప్పుడే సాధ్యమౌతుంది

'అట్టెన్షన్!!' డ్రిల్లుచెప్పే ఆడమేష్టరు మళ్ళీ ఉద్వేగానికి ఉపక్రమించింది "ఆ! ఇట్లాచూడండి! మీలో ఎవరెవరు పడుపంచి చేతులతో బొట్టనవేళ్ళను ముట్టుకోగలరో చూద్దాం! ఆ! ఆ!! అట్లా! అట్లా!, కామ్రేడ్స్, ఆ! పడుపంచాలిఒకటి! రెండు, ఒకటి, రెండు

ఈ రకమైన వ్యాయామం అంటే విన్‌స్టన్‌కు అసహ్యం అరికాళ్ల దగ్గర నుంచిగజ్జలదాకా జలజలలాడిపోతుంది దగ్గు తెరగా వస్తుంది ఇంతవరకు తలలో మెదిలే ఆలోచనలతో కొంతకాకపోతే కొంతన్నా సంతోషం తనకు కల్గుతున్నది ఇప్పుడు అది అంతా మాయమై పోయింది జరిగిపోయిన చరిత్ర అంతా మార్చబడింది ఒక్క మార్చడమే కాదు, రూపు మాపబడింది నీకు ఏదో విషయం జ్ఞాపకంవున్నది అది నీమనస్సులోవుంది బయట ఇది నిజమో, అబద్ధమో తేల్చుకోనేందుకు, ఆ జరిగిన చరిత్రనుగూర్చిన రికార్డులు ఏమన్నా వుంటేగదా, అది నిజంగా జరిగినట్లు నీవు స్థాపించగల్గేది! బడాభాయి పేరు ఆసలు ఏ సంవత్సరంలో విన్పించిందో విన్‌స్టన్ గుర్తుకు తెచ్చుకోవాలని ప్రయత్నించాడు 1960 ప్రాంతాల్లో అయివుంటుంది, బడాబాయి పేరుబాగా విన్పించడం ప్రారంభమై అయితే ఇది గూడా రూఢి అని అనుకోనే వీలు కన్పించదు పార్టీచరిత్రల్లోఅయితేబడాభాయి ఆదినుంచి పార్టీఎంరతుకుడుగా కన్పిస్తాడు నెమ్మదిగా, నెమ్మదిగా అతనికి పార్టీలోవున్న సంబంధం, పార్టీలో అతని పెద్దరికం, 1920, 1930 ల నాటికి చరిత్రకు పట్టించడం క్రమంగా జరిగిపోయింది ఆ లోజాల్లో పెట్టుబడిదార్లు సిలెండర్ల వంటి టోపీలు ధరించి, మోటారు కార్లలోగాని, గుఱ్ఱాలబళ్ళలో గాని లండన్ వీధులవెంట విచ్చలవిడిగా తిరుగుతూనే వున్నారు ఆ బళ్ళు అద్దాలబళ్ళు ఆ కార్లు తోలువులు అద్దాలు తెలుపులు నీటిల్లో తిరగడం తప్ప ఈ పెట్టుబడి దార్లకు ఇంకోపనిలేదు ఇందులో ఎంతనిజం, ఎంత అబద్ధం? ఆ విషయం తేల్చడం కష్టం అయితే అసలు నిజానికి పార్టీ ఎప్పుడు పుట్టింది? ఈ ప్రశ్నకుగూడా సరియైన ప్రత్యుత్తరం విన్‌స్టన్‌కు దొరకలేదు 1960 ముందు ఎప్పుడు గాని తాను 'ఇంగ్‌సాక్' అన్న మాటను విన్న పాపాన పోలేదు అంతకు పూర్వం ఇంగ్లీషు సోషలిజం అన్నది వుండివుండవచ్చు ఇంగ్లీషు సోషలిజం అన్నది పాత భాషలోని మాట పయిబోల్ ఇంగ్‌సాక్ సిద్ధాంతం అయింది దేన్ని చూద్దామన్నా ఇట్లాగే అంతుపంతు దొరక్కుండా వుంది అయినా, కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నికొన్ని విషయాలు పార్టీ చెబుతున్నవి నిజాలు ఎంతమాత్రం కావని నీకు తెలిసిపోతూ వుంటుంది పార్టీ పుస్తకాల్లో విమానాలను పార్టీ కనిపెట్టినట్లు వ్రాయబడివుంది అది అబద్ధం, తన చిన్నప్పుడు గూడా, ఆవిమానాలు వున్నాయి అందుచేత అది అబద్ధమని తనకు తెలుసు అయితే ఇందువల్ల నీవు ఋజూచేయగల్గేది ఏమిటి? ఏమీలేదు పార్టీ విమానాలను కనిపెట్టలేదని నీవు ఋజూచేసేందుకు అచ్చట ఏమీలేదు ఒకసారిమాత్రం తనకు అట్టి సాక్ష్యంఒకటి లభించింది చరిత్రలో జరిగిన సంఘటనలను పార్టీ అవృతీకరించిందని బల్లగుద్ది చెప్పేందుకు తగిన సాక్ష్యం, కేవలం లేశ సాక్ష్యం లభించింది అయితే అప్పుడు .

"స్మిత్, నిన్నే!" డ్రిల్లుచెప్పే ఆడమేష్టరు కొంపఅంతా మునిగిపోయినట్లు సర్వదర్శనం మీంచి శకలు మెండలు పెట్టింది "6079 స్మిత్ డబ్ల్యు! నువ్వే! కొంచంవంగు, ఆ! వంగావా! అరే! అట్లా వంగుతావేమిటి? నీకు తెలుసు, ఎందుకు వంగాలని! ఆ! అంతేనా! ఇంకాకొంచెం! అట్లా! కామ్రేడ్! అట్లా! ఆ! అదీ! ఇక చాలు స్టాండ్ ఈజీ! అంతాను నేను చేస్తున్నా చూడండి"

విన్‌స్టన్‌కు ముచ్చెమటలు పోశాయి ఒళ్లంతా స్నానం స్నానం అయిపోయింది ముఖంలో మాత్రం కేవలికలేమీ మారలేదు కళ్లు పొడుచుకు చూచినా అందులో ఏమీ కన్పించదు ఎప్పుడూ అట్లాగే వుండాలి వ్యాకుల పడుతున్నట్లు వుండరాదు రోషం కన్పించకూడదు కళ్లు ఒకసారి అప్రమత్తంగా కదిలితేచాలు, నీపని అయిపోయిందన్నమాటే డ్రిలుచెప్పే ఆడమేష్టరు చేతులను తలకు పైజాకాఎత్తి, పొట్లులేకుండా వంగి, కాలి బొట్టనవేళ్లను రెంటిని పట్టుకొన్నది "చూసారా! కామ్రేడ్స్! అట్లా చేయాలి ఇంకోసారి చూడండి నాకు ముప్పైతొమ్మదివిండ్లు, పల్లురు పిల్లలు సరా! ఇటుచూడండి" మళ్లీ ఆమె యథాపూర్వంగా చేతులు పైకెత్తి, పడుం వంచి, బొట్టన వ్రేళ్లుతాకింది "చూసారా! నామాకాళ్లు వంగలేదు కడ్డీల్లాగా నిలవాలి చెయ్యాలన్న పట్టుదల వుండాలి గాని, మీరూ చేస్తారు" ఈ మాటలు వంగివున్న ఆమె నిటారుగా లేస్తూ అన్నది వల్లభై అయిదు ఏళ్లలోపల్వయస్కి ఎవడైనా, ఈపని తేలిగ్గా చేయవచ్చు మనం అంతా యుద్ధంలో! పెళ్లి, అగ్రరంగాల్లోదూకమనుకోండి అయినా అన్నింటికి సిద్ధంగా వుండాలి మలబారు రంగంలో మన సైన్యం సగగతి గుర్తు వుంచుకోండి! జలదుర్గంలో వాటిలను జ్ఞాపకం వుంచుకోండి వారి నిఘంటు-ఇవే మనకు కావలసింది ఇప్పుడు వీడీ! ఒకసారి! ఒకటి, రెండు ఓ! బాగుంది అట్లా! అట్లా!! బాగుంది?" విన్‌స్టన్‌కు దగ్గు వచ్చింది అతచ్చివ దగ్గునుంచి అపుకుంటూ బలవంతాన పడుం అమాంతం వంచి బొట్టనవ్రేళ్లు పట్టుకున్నాడు ఇది కొన్ని సంవత్సరాలు క్రితమైతే ఏ సమస్య జరిగిన పనికొరదు ఏనుగులు ఏదీ చేయగా, దెయ్యాలు ఏదో చేసినట్లు, నేటికి సాధించాడు డ్రిల్లుచెప్పే ఆడమేష్టరు అందుకు శిక్షణ ఇచ్చింది.

అనురాగం

(5-వ పేజీ తరువాయి)

మంచు కురుస్తున్నదా?" అన్నది అరుణ

"ఇందాక నా ప్రశ్నకి సమాధానం చెప్పు"

"సరిపోయింది మెలకువగావున్నానుకాబట్టి తీశాను"

"ఐతే అవతల మంచుకురుస్తున్నదికాని—ఎందుకా చిమ్నీ అట్లా మసిపట్టిస్తావ్?"

"బెడ్‌రూంబల్బు తీసుకురమ్మంటే బద్ధకంమరి—"

పదిహేను నిముషాల్లో భూషణం నిద్రపోయాడు కాని అరుణ నిద్రపోలేదు ఈరాత్రి మరి నిద్రరాదా అనుకున్నది ఆమె ఆలోచనలు ఎక్కువవుతున్నకొద్దీ ఆ నిద్ర రాకపోవటం కూడా అట్లాగే ఎక్కువవుతున్నది ఎంత కళ్ళుమూసుకున్నా అమ్మరూపు కనబడటం మానలేదు 'ఆరు నెల్లయిపోయిందా అమ్మనుచూసి—' అని వొకసారి నెమ్మదిగా కళ్లమ్మట నీళ్ళు కూడా కార్చింది గడియారం మరో రెండు నిముషాల్లో రెండు గంటలు కొడుతుందనగా అప్పుడు కునుకు వొచ్చింది అరుణకు!

అరుణవాళ్లకుటుంబంలో వొక్కతే ఆడపిల్ల తల్లి గారాబంగా పెంచింది అరునెల్లకిందట భూషణానికిచ్చి పెళ్లి చేశారు తిర్వాత పట్నం చేరింది ఈ ఆరునెల్లల్లోనూ అరుణతండ్రి రెండు సార్లూ, అన్న య్య మూడుసార్లూ వొచ్చారు అంతే—అరుణగాని భూషణంగాని అటు పెళ్లి లేదు ఈ ఆరునెల్లూ హాయిగా వున్నయ్ కాని అప్పుడప్పుడుమాత్రం అమ్మను చూడాలనీ పుట్టింటికి వెళ్ళాలనీ అనుకు నేది కాని ఆలనుకోవటం ఈరాత్రి చాలాదూరం పోయింది భూషణం అంటే అరుణకు చాలా ప్రేమ భూషణానికూడా అరుణమీద అంతఅనురాగమూవున్నది ఈ అన్యోన్య సంబంధంతో హాయిగా ఈ పట్నంలో ఈ ఇంట్లో రోజులు గడిచిపోతున్నయ్ ఇంటి చుట్టూ 'ఫెన్సింగూ' చిన్న గేటూ—లోపల పూలమొక్కలూ తర్వాత ఎత్తుగా చిన్న భవనానికిమల్లే ఇల్లూ అవన్నీ చాలా హాయిగా వున్నయ్, భూషణంగాలికోసం పూలతోటలో మంచం వేసుకున్నాడు అరుణకు భయం లోపల పడుకుని తలుపు గడియ వేసుకుంటేనేకాని నిద్రరాదు మర్నాటి పొద్దున్న భూషణం లేచి అరుణను లేపాడు

"ఏడుగంటలదాకా ఏమిటా మొద్దు నిద్ర? లే—" అన్నాడు భూషణం బద్ధకంగా అరుణ లేచింది నవ్వుతున్న భూషణం మొహంచూస్తూ, "పాపం రాత్రి బొత్తిగా నిద్రలేనట్టుంది—దొంగలభయమే?" అన్నాడు భూషణం

"మీలాగే" అని చిరాగ్గా వో సమాధానం ఇచ్చి వెళ్లిపోయింది

భూషణం కాఫీ తాగుతూ "ఏమిటి సంగతి?" అన్నాడు.

"ఏముంది?"

"రాత్రి నిద్రలేదుకదా అని—"

"ఏవరుచెప్పారు?"

"చెప్పాలేం? ఏడింటికి లేచావు నయం—"

సమాధానం ఇవ్వకుండా అరుణ కాఫీగ్లాసు తీసుకుని వెళ్ళిపోయింది ఈ ఇంటినిచూస్తూ పనుల్ని చేస్తున్నప్పుడు అరుణకు అమ్మమీద రాత్రి కలిగినంత మనస్సు కలగలేదు కాని వొకసారి వెళ్ళాలనుకుంది

భూషణం భోజనం చేస్తున్నాడు అరుణ ప్రక్కనే కూచుని నెమ్మదిగా అన్నది—"వొకసారి మా అమ్మని చూడాలని వుందండీ"

"ఏం?"

"ఏం ఏమిటి? చూసి చాలా రోజులయిందికదా అని—"

"సరేఐతే- రమ్మనిరాయి" అనేసి భూషణం చెయ్యికడుక్కునిలేచాడు అరుణ మరేం అనలేదు అమ్మను చూట్టమేగా తనక్కావల్సింది? అమ్మ వొస్తేసరే - తనుకూడా భూషణాన్ని విడిచిపెట్టిపోవక్కర్లేదు- అనుకున్నది

భూషణం ఆఫీసుకు పోయి నాక అరుణ భోంచేసి పసారాలో పడుక్కుని పుస్తకం చదువుతున్నది రెండు వేలేలు చదివినాక ఆ పుస్తకం మరిచదవబుద్ధిపుట్టలేదు ఆ బుద్ధి మళ్లీ పుట్టింటివేపు పరుగెత్తింది అమ్మనుచూడటం తనకు ముఖ్యం ఐనా అమ్మను ఇక్కడికే రమ్మనిరాస్తే - ఆమెవొచ్చినా తనకది అంతగాలేదు వొకసారి వాళ్ళందర్నీ చూడాలి ఇదికూడాసులభమే! రాస్తే అంతావొస్తారు కాని ఆవూరూ స్నేహితులూ ఇట్లా వొకసారిచూస్తే ఆ ఇంట్లో తనవాళ్ళను చూసిన ఆనందం ఈ ఇంట్లో చూస్తేరాదు అరుణకు నిద్రలేకపోయినా కళ్లు తెరిచేశేలగన్నది ఆ కలలో తను తన వూరువెళ్లింది నాన్నగారు స్టేషను కొచ్చి ఆప్యాయంగా తీసుకెళ్లారు ఇంటి గుమ్మంలోనే అమ్మ తనరాక కోసం ఎదురుచూస్తూ నించుంది తనని చూడగానే వొకసారి కౌవలించుకుని 'వచ్చావా తల్లీ?' అని అడిగింది తను నెమ్మదిగా చిరునవ్వు నవ్వి 'ఆం' అన్నది తమ్ముళ్లిద్దరూ 'అక్కా అక్కా' అని దగ్గిరికొచ్చారు వాళ్ళను తనుఎత్తుకుంది చిన్నవాణ్ణి ముద్దుపెట్టుకు, పిప్పర మెట్లుఇచ్చింది ఆ పూట ఎంతో హాయిగా ఇక్కడికబుర్లూ అవీ వాళ్ళకు చెప్తూవుంటే వాళ్ళంతా తనకేసి ఎంతో ఆత్రంగా వినసాగారు ఆ సాయంత్రం తనస్నేహబృందం అంతావొచ్చింది వాళ్ళల్లో కొందరికి పెళ్లిళ్ళయినై కొందరికి కాలేదు కానివాళ్ళంతా తనని హేళన చెయ్యటం మొదలెట్టారు అందులోకి ఆ సుశీల మరినూ 'పెద్ద దానివయి పోయి నా నే అరుణా - మా లో మాట్లాడతావా మరి—' అంటూ వొకటేగోల! ఎంతో హాయిగా ఆకబురూఈకబురూ వింటూ వాళ్లంతా ఎంతో నవ్వుకున్నారు ఎంత హాయిగా వుంది! ఇదంతా అరుణ చక్కగా వూహించినట్టూర్చింది తను పెళ్లే వొకసారి బాగుంటుంది కాని — తను భూషణాన్ని విడిచిపెట్టి వుండలేదు ఇప్పుడు కాస్త వయం కాని మొదట్లో ఐతే ఆయన ఆఫీసుకుపోయి తిరిగి వొచ్చేవరకూ ఆ గుమ్మంలో నించుని వొకటే చూసేది ఇప్పుడు తను వెళ్ళిపోతే ఆయనమాత్రం వొక్కరూ వుండగలరా?—వుంటారు ఏం? వో పదిరోజు లామాత్రం వుండలేరూ? తను సాధ్యమయినంత త్వరలో తిరిగొచ్చేస్తుందిగా—

ఆ రాత్రి భోజనాలయినాక పూలతోటలో వెన్నెట్లో మంచంమీద భూషణం ప్రక్కన కూచుని ఆ మాట అన్నది

"మావాళ్లింటికి వోపారి వెళ్ళాలని వుందండీ!"

"ఏం? అంత కోరికే?"

"కోరికేమిటి? చూడాలని"

"ఇక్కడికే వొస్తేకాదా?"

"వుహూ(ఆ వూరెల్లి చూస్తే నేమీ స్నేహితు "

"మరి నేనేం అవుతాను?"

"ఏం? పది రోజులేగా-వుండండి"

"అమ్మా! నువ్వు వెళ్లిపోతే నేను చెయ్యి కాల్చుకోలేను సుమా"

"మరివండీ—అవతల ఇంట్లోఆయన చూసండి—వెళ్ళాన్ని పురికికి పంపి రెండు పూటలా ఎట్లా వంటచేసుకుని తిని "

"వాడ కలవాటు"

"పోనిండయితే—" అరుణ లేవబోతే భూషణం చెయ్యిపట్టుకుని ఆపి కూచోపెట్టాడు గాలి కెరటం తోసినట్టు దికి తోటలోవున్న పూలవాసన వొక్కసారి విజృంభించి ముత్తెక్కించింది

"ఐతే ఈరాత్రిబండికే పోతావా?"

"బాపుంది, ఏమిటా మాటలూ?"

"ఏమున్నా సుగనక?"

"కాకఏమిటిమరి? మా వాళ్లింటికి వెళ్లానన్నాను మీరు వెళ్లమంటే వెళ్లాను గాని— 'ఈరాత్రికే పో' అని

భూషణం నవ్వాడు. "వూరికే అన్నాను లే ఐతే నిజంగా వెళ్లాలనే వుందా?"

"నాకు ఇబ్బంది లేకపోతే—"

"నాకేంఇబ్బంది? వంటతప్ప"

"అది చాలదూ? ఈ పదిరోజులూ కారియర్ తెప్పించుకోండి"

భూషణం వింటున్నాడు

"కాఫీ పొద్దున్నే పెట్టుకోవొచ్చు మధ్యాహ్నం? ఎట్లాగూ హోటల్లోనే తాగుతారు—"

"పదిరోజు లుండాలా?"

"ఎన్నాళ్ళుగనుక? వెళ్ళిన తర్వాత పదిరోజులన్నా వుండొద్దా?"

"ఐతే రేపు వెళ్తావా?"

"మీ ఇష్టం" అరుణ సంతోషంగా వాలిపోయింది

అరుణ వెళ్ళటం భూషణానికి బాగా లేకపోయినా — ఆమె మాట కాదనలేక మర్నాడు మెయిల్లో పంపాడు ముందుగానే మామగారికి వైరిచ్చి — రెండోతరగతి ఆడవాళ్ళ పెట్టెలో అరుణను ఎక్కించి ఇంటికొచ్చాడు రైలు బయల్దేరే వేళ వరకూ అరుణ చెప్తూనే వుంది — "జాగర్తగా వుండండి - ఈ పదిరోజులూ హాయిగా గడిపేయండి-రాత్రి పెందరాళే ఇంటికొచ్చిపడుకోండి - మిన్న ఎక్కడో దొంగలుపడ్డారుట-రామమ్మవొచ్చి పనంతా చేస్తుంది - మీరేంచెయ్యకండి—" ఇట్లాంటివే ఎన్నో మాటలు చెప్పింది భూషణం నవ్వి "సరేలే" అన్నాడు.

రైలుబయల్దేరినతర్వాత అరుణకు భర్తనువిడిచిపెట్టి ఇట్లా వొంటరిగా బయల్దేరటం కొత్తఅనుభవం ఈ అనుభవంతో ఆమెకు కొద్దిగా విచారం కలిగింది ఐతే ఆ విచారంలో పుట్టింటికి పోతున్నాననే సంతోషం లేకపోలేదు!

సుబ్బారావుగారు స్టేషను కొచ్చి కూతుర్ని దింపాడు "ఎందుకే అలా తొందరగా ఈ ప్రయాణం?" అన్నాడాయన. కూతుర్ని చూడగానే కుశలప్రశ్న లేమీయకుండా ఈ ప్రశ్న మీటి అనిపించింది అరుణకు "వూరికే"

"మీ ఆయన కోప్పడ్డాడేమిటి?"

"అబ్బే నాకేమీ అందర్నీ చూడాలనిపించి వెళ్తానన్నాను - వెళ్ళమన్నారు-"

"కులాసాగా వున్నారా ఇద్దరూ?" అని అప్పుడడిగాడు సుబ్బారావుగారు

అరుణ రావటం ఇంట్లో వున్నవాళ్ళందరకూ ఆశ్చర్యమూ ఆనందమూ కలిగించాయి ఈ తొందర ప్రయాణానికి కారణం వాళ్ళకు అర్థంకాలేదు

'ఏదో కీచులాడుకుని వుంటారు-' 'మాటాంతికి కిరకెట్టింది' అని ఇరుగిరుగు వుంటుంది' అన్నది అరుణ తల్లి టెలిగ్రాం అందగానే

"ఏమోగోల-డబ్బుదండగ చేసుకుని ఈ ప్రయాణం ఎందుకో" అన్నాడు సుబ్బారావుగారు వాళ్ళంతా అదే కారణంగా భావించారు అరుణవొచ్చి వాళ్ళందరకూ చెప్పిందాకా వాళ్ళకు ఆ భావన వొదలనేలేదు

అరుణకు ఆ రోజంతా పుల్లాసంగా గడిచింది తను వూహించిన వూహలు నిజమయినయ్ మధ్యాన్నం ఇరుగు పొరుగువాళ్లంతా వొచ్చి ఎన్నాళ్నో అడిగి విని వెళ్ళారు 'ఎంతఆనందంగా వుంది' అనుకున్నది అరుణ

"అమ్మా—నే కొక్కణే పడుకోటం?" అన్నది రాత్రి అరుణ

"ఇక్కడే పడుకోక్కా మంచం వేస్తాను" అని ఆవిడ తన మంచం పక్కనే మంచం వేసింది చిన్నవాడు అక్కపక్కనే పడుకుంటానని అల్లరి ప్రారంభించాడు

"వొద్దమ్మా—అది చికాగ్గా ప్రయాణంచేసి వొచ్చిందా—హాయిగా పడుకుంటుంది-పడుకోక్కనీ నువ్వు వూరికే తెగదొర్లి దాన్ని మరి నిద్రపోనీవు" అని తిట్టిపడ్డది అమ్మ

"పోనీ పడుకోనీ లే—చిన్నతనం" అని అరుణ వాణ్ణి తన మంచం మీదకు తెచ్చుకుని పడుకోబెట్టుకున్నది

ఈరాత్రికూడా అరుణకు వెంటనే నిద్రరాలేదు అమ్మనుచూసి హాయిగా నిద్రపోవొచ్చు అనుకున్నది నిన్న అమ్మను చూడటం తనకు ముఖ్యం— చూసింది—ఇరుగుపొరుగు వాళ్ళూ అంతావొచ్చారు తనకోరిక చక్కగా నెరవేర్చినందుకు భూషణానికి కృతజ్ఞతలు తెలుపుకున్నది భూషణం గుర్తుకు రాగానే అరుణ ఆలోచించింది ఆయన ఇవాళ ఎట్లావున్నారో- తను ఆయన్ని వొదిలి వుండటం ఇదే మొదలు హోటలుకుపోయి భోంచేశారో-ఇంటికే తెప్పించుకున్నారో- ఇంటికి తెప్పించుకుంటే నానా బాధపడాలని హోటలుకేపోయి తినివుంటారు ఆయనకు ఆ భోజనం/ అసలు సయించదు పడదుకూడా! ఈ సంగతి ఆయనే చెప్పారు చాలాసార్లు ఈ పాటికి పడుకున్నారోలేదో - విధవదొంగలభయం వొకటి-సినిమాకు వెళ్లారేమో-అబ్బే తను లేకుండా వెళ్లరు అరుణ ఇట్లాగే 'ఆయన'గురించి చాలా చెప్పుకుని నిద్రపోయింది

మర్నాడుకూడా చాలా ఆనందంగా గడిచింది అవాళ అరుణకు వాళ్ళమ్మ తలంటుపోసి పిండివంటలతో భోజనం పెట్టింది కిలకిలమని నవ్వులూ కబుర్లూ ముచ్చట్లూ ఎంతో హాయిగా వున్నది కాని ఈహాయిలో అక్కడా అక్కడా కొంత దిగులు కనుపిస్తున్నది అరుణకు! ఇది 'ఆయన' గుర్తురావటమే! రాత్రి భోంచేస్తున్నప్పుడు భూషణం ఘటాలున గుర్తురాగానే అతుణదిగాలుపడి కష్టంఐనా ముద్ద నోటకుక్కుకున్నది సయించలేదు - చెయ్యికడుక్కుని లేచిపోయింది!

"అదేమిటే?" అన్నది అమ్మ

"మనస్సు ఆయనగారిమీద వెళ్లినట్టుంది" అని నవ్వాడు అరుణ అన్నయ్య

"అవును" అందామనుకుని - "అకలి లేదు" అన్నది అరుణ.

"బాపుందే - మరీచుట్టు సాయంత్రం ఎంతిన్నావనీ అకలిలేకపోవటానికి?" అరుణ మాట్లాడలేదు పోయి వాకిట్లో మంచంమీద పడుక్కుంది తనులేకుండా ఆయన ఎట్లావున్నారో అనుకుంది తను పారిగింటికో ఎక్కడికో ఎప్పుడన్నా వెళ్తే వొచ్చేవరకూ ఆయనకు మరీ ఇది! అట్లాంటిది ఇప్పుడెట్లా వున్నారు మరి? తను రావటం ఆయనకు ఇష్టంలేదు తన బలవంతం చాతపంపించారు గాని ఈ పూరొచ్చి ఇంకా రోజు గడిచిందో లేదో అప్పుడే ఎన్నాళ్లో అయిపోయినట్టుంది ఇవాళ కూడా ఆయన హోటల్లో భోంచేశారా? ఏమా-ఆయనకు పడదు వొంటికి ఏదన్నా వోస్తే? అరుణ ఘటాలుపలేచి కూచుంది ఆటూఇటూచూసి మళ్ళీ పడుక్కుంది ఆయనపనిచుకుంటున్నారేమో-నామోహం కాఫీపెట్టుకోలేకుంట ఏంచేస్తారు? తను ఎట్లా విడిచిపెట్టేసి వొచ్చింది తనభర్తను? అదంతా అమ్మమీద ప్రేమవల్ల నిజమే- అమ్మను చూసింది ఈ యింటిని తను చూసింది స్నేహితుల్ని చూసింది తనకోరిక తీరిపోట్లేగా తనకు ఇంకా బొత్తిగా ముళ్లమీద వున్నట్టుంది పదిరోజులుందామనుకుంది కానివుండటం కష్టం తనమనస్సు ఎందుకిట్లా అకస్మాత్తుగా మారిపోయిందో తెలియటం లేదు! ఆయనముందు పంపరేమో అనుకున్నది కాని ఏదో విధంగా ఆయన్ని వొప్పించింది అమ్మను అక్కడికే రమ్మంటే పని! ఆరాత్రి ఇక్కడకు రావాలనే వాంఛకన్నా ఈ రాత్రి అక్కడకుపోవాలనే వాంఛ చాలా వొత్తిడితో అరుణమీద పని చేస్తున్నది!

ఆ రాత్రి అరుణకు కంటిమీద కునుకులేదు వొకటేఆలోచన తొందరపడి తను వొచ్చేసింది అమ్మను రమ్మంటే తీరిపోయేది ఆయనను అనవసరంగా కష్టాల్లో నోస్తున్నది ఈ వొక్కరోజూ ఆయనకు వొక యుగమల్లే గడిచివుంటుంది ఏంచేస్తున్నారో-ఏంచేశారో? ఈ ఆలోచనలు ఆమెను తిరిగి తన ఇంటివేపు తీసుకుపోయినయ్ అరుణగుండెల్లో కూడా సుబులుకూడా లేచింది!

మర్నాడు పొద్దున్న సుబ్బారావుగారు కాఫీతాగుతూంటే అరుణపోయి "నాన్నా- నేను ఇవాళ పోతాను" అన్నది ఘటుక్కున ఈ మాటకు ఆయన చేతిలో కాఫీగ్లాసు కిందపడి పోయేంతపరిస్థితి నిర్వుడ్డది "ఏమిటే నువ్వన్నదీ అతనికి అర్థంకాలేదు!

ఇదీ? నీకు పిచ్చా వెర్రా? నిన్న వొచ్చావు ఇవాళపోతానంటావు ఈ రైలు వాళ్లకు డబ్బుపొయ్యటం చాలా ఇష్టంగా వున్నట్టుంది పదిరోజులన్నా వుండకుండా ఏమిటిది?" అని ఆయన కసురుకొన్నాడు

"లేదునాన్నా-ఇవాళే పోతాను నన్ను కాదనకండి ఆయనకు వైరిచ్చి నన్ను బండెక్కించండి"అని నూటిగా అనేసి వెళ్లిపోయింది బాల్లమ్మ నెమ్మదిగావెళ్లి" ఏ మొచ్చిందే నీకూ?" అన్నది

"నాకేం గాలేదమ్మా నేను ఇవాళే వెళ్లిపోవాలి ఆయనకు వొంట్లో బాగాలేదు" అని తొందరింది

"ఐతే మరెందుకొచ్చావ్?"

"నిన్ను చూడాలని బుద్ధి పుట్టి ఐనా నిన్ను చూశానుగా-వీలు చూసుకుని నువ్వేరా అక్కడికి" అని పెట్టెసర్దటం ప్రారంభించింది

"ఐతే నిజమే చేశే?" అన్నది అమ్మ

"అవును మరి నన్ను అడ్డుపెట్టకు ఆయన కెంగపెట్టకుంటాను నీకు తెలీదు అన్నయ్యను బండెప్పడొస్తుందో కనుక్కో"

ఆవిడ ఒక్కసారి కూతురిమొహం చూసి "మరీ చిత్రమే" అనేసి వెళ్లిపోయింది సుబ్బారావుగారుఎంతచెప్పిన